# రాయితీల ఫలాలు కస్టమర్లకే

మొదటి పేజీ తరువాయి

సైబర్ కమ్యూన్ ప్రాజెక్టులోనూ 70 శాతం మేర ఫ్లాట్లను విక్రయించాం. మాంద్యం నేపథ్యంలోనూ అపర్ణా ప్రాజెక్టుల్లో విక్రయాల జోరు తగ్గలేదు. మాంద్యం ప్రభావం మాపై ఉంటుందని భావించడం లేదు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొనే ఈ ప్రాజెక్టు డిజైన్‌ను రూపకల్పన చేశాం. ఇటీవలే పలు కార్పొరేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపాం. ప్రాజెక్టులో పలు బ్లాకులను ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేటాయించడానికి ప్రయత్నిస్తున్నాం. ఫ్లాట్ల కేటాయింపుల ప్రక్రియ పకడ్బందీగా జరుగుతోంది. డిపాజిట్ ఐదు, పది శాతం కాకుండా ఏకంగా రూ. 18 లక్షల రూపాయల చొప్పున ఒక్కో ఫ్లాట్‌కి మార్జిన్‌మనీ వసూలు చేస్తున్నాం. దీనివల్ల క్యాన్సిలేషన్ సమస్య తలెత్తే అవకాశం లేదు. ఇక్కడి ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులపై వేటు పడే అవకాశం లేదని ఆయా కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు స్పష్టం చేయడం కూడా మార్కెట్‌కు లాభిస్తోంది. వడ్డీ రేట్లు తగ్గడంతో గత నెలరోజులుగా మార్కెట్లో మళ్లీ కదలిక వచ్చింది. రియల్టీ రంగాన్ని ప్రాధాన్య రంగంగా గుర్తించిన ప్రభుత్వం పలు రాయితీల్ని ఇటీవలే ప్రకటించింది. ఆకాశాన్నంటిన నిర్మాణ సామగ్రి ధరలను తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ కార్యరూపం దాలిస్తే నిర్మాణ వ్యయం తగ్గే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఈ ఫలాలను మా



ప్రాజెక్టు కొనుగోలుదారులకు బదిలీచేస్తాం. స్టీలు ధరలు తగ్గాయి. సిమెంటు ధర కూడా తగ్గే అవకాశం ఉంది కాబట్టి ఈ నెలలో వీటిపై సమీక్షించి ధరలు తగ్గించే విషయంలో తగు నిర్ణయం తీసుకుంటాం. ఇప్పటికే చదరపు అడుగు రూ.3,300 పై కొన్న వారికి రేటు తగ్గించాం.

సుమారు 16.7 ఎకరాల్లో నిర్మితమవుతున్న అపర్ణా సరోవర్ ప్రాజెక్టును 2010లోగా పూర్తి చేయనున్నాం. ఇప్పటి వరకూ నాలుగు టవర్ల పనులు పూర్తికావచ్చాయి. మిగిలిన 10 టవర్లలో 30 అంతస్తులను మరో మూడు నెలల్లోగా పూర్తి చేస్తాం. పూర్తికావచ్చిన నాలుగు టవర్లను ఈ ఏడాది సెప్టెంబర్ లేదా డిసెంబర్‌లో కొనుగోలుదారులకు అందజేస్తాం.